

హైదరాబాద్ వార్త

# వైన్స్, మాసం దుకాణాల ముందు జనం క్యూ..

**-గాంధీ జయంతి నేపథ్యంలో...**

**-ఒకరోజు ముందే మద్యం, నాన్‌వేజ్ కొనుగోలు**



**హైదరాబాద్, అక్టోబరు 1 ,ప్రభాతవార్త :** దసరా వచ్చిందయ్యా.. సరదా తెచ్చిందయ్యా అని పాడుకుంటాం.. దసరా రోజు ముక్కలు, బొక్కలు లేకుండా నడిచిద్దా చెప్పండి.. అలాంటి దసరా ఈసారి డ్రై డే రోజు వచ్చింది.. అలాంటి ఇలాంటి డ్రై డే కాదు.. గాంధీ జయంతి అక్టోబర్ 2న వచ్చింది. మామూలుగానే గాంధీ జయంతికి డ్రై డే కామన్. ఈసారి అక్టోబర్ 2న దసరా రావటంతో చికెన్, మటన్, మందు ప్రియులు అల్లాడిపోతున్నారు. దసరా రోజు ఇవేమీ లేకపోతే ఇక పండగ ఏంటీ అంటూ.. ముందు రోజునే అన్నీ ప్రిపేర్ చేసుకున్నారు. దీంతో అక్టోబర్ 1 బుధవారం తేదీన మందు షాపుల దగ్గర బారులు కనిపించాయి. మందు ప్రియులు ముందుగానే కావాల్సిన లిక్కర్ కొనుగోలు చేస్తూ కనిపించారు. మహర్నవమి రోజునే ఇంట్లోకి ముక్క, చుక్క తీసుకొచ్చి పెట్టుకుంటున్నారు. దీంతో హైదరాబాద్ సిటీలో చికెన్ షాపులు, వైన్ షాపుల దగ్గర రద్దీ బాగా ఉంది. రాత్రి 10 గంటల వైన్ షాపులు బంద్ అవుతుండటంతో..మధ్యాహ్నం నుంచే వైన్స్‌ల ముందు జనం బారులు తీరారు. సాధారణంగా సెలవు దినాల్లోనే మాంసం దుకాణాలు కిటకిటలాడుతుంటాయి. అటువంటిది దసర పండగ, గాంధీ జయంతి రోజన రావడంతో మాంసం ప్రియులు పండగలకు మందు,ముక్కా దొరదేమోనని ఆందోళన చెందుతున్నారు.ఈ క్రమంలోనే ముందు రోజే మటన్, చికెన్ తీసుకు వచ్చి తమ ఫ్రిజ్‌లలో స్టాక్ పెట్టుకుంటున్నారు.మాసం ప్రియుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని బుధవారం అర్ధరాత్రి వరకు అమ్మకాలు జరిపారు వ్యాపారులు..

**గతనెల మద్యం అమ్మకాలు ఇలా....**

సెప్టెంబర్ నెలలో 3 వేల కోట్ల మద్యం అమ్మకాలు జరగ్గా ఒక మంగళవారమే రూ. 333కోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్లు అధికారులు చెబుతున్నారు.వాటిలో 3 లక్షల 21 వేల లిక్కర్ కేసులు అమ్మకం జరగ్గా, 3 లక్షల 24 వేల కేసులు బీర్ల అమ్మకాలు జరిగినట్ల తెలిపారు.బుధవారం కూడా రూ.400 కోట్ల వరకు మద్యం సేల్ జరుగుతుందని అధిరాలు అంచనా వేస్తున్నారు.గత నెలలో రూ. 3 వేల 48 కోట్ల 51 లక్షల మద్యం, రూ. 29 లక్షల 92 వేల కేసులు లిక్కర్ అమ్మకం ,36 లక్షల 48 వేల బీర్ల అమ్మకాలు, జరిగినట్లు అధికారులు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం సెప్టెంబర్ నెలలో రూ 210 కోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్లు చెబుతున్నారు.

# పట్నం వదిలి..పల్లెకు..

**-దసరాకు సొంతూళ్లకు వెళ్లిన నగరవాసులు**

**-గత నాలుగైదు రోజులుగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిట**





**హైదరాబాద్,అక్టోబరు 1,ప్రభాతవార్త:** దసరా సందర్భంగా పట్టణం పల్లెబాట పట్టింది. భాగ్యనగర వాసులు తమ తమ సొంతూళ్లకు వెళ్ళారు. దీంతో తెలంగాణ జిల్లాలకు వెళ్లే ప్రయాణికులతో హైదరాబాద్‌లోని ప్రధాన బస్టాప్‌లన్నీ రద్దీగా మారాయి. సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్ దగ్గర ప్రయాణికుల రద్దీ కొనసాగుతుంది.సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో బస్టాప్‌అంతా సందడిగా మారింది. మరోవైపు పండగ సందర్భంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని మరో 15రైళ్ల ఏర్పాటు చేశారు. కానీ డిమాండ్ ఎకు క్కవగా ఉండే విజయవాడ, విశాఖ తిరుపతి వంటి ప్రాంతాలకు ఉన్న రైళ్ల చాలా తక్కువ. ఇప్పటికే అన్నిరైళ్లలో వెయింట్‌లిస్టు భారీగా నమోదైంది. కొన్ని రైళ్లలో సంక్రాంతి వరకు కూడా రిజర్వేషన్లు బుక్ అయ్యాయి. ఒకవైపు రైళ్ల కొరత, మరోవైపు ఆర్టీసి బస్సులు లేకపోవడంతో ప్రైవేట్ బస్సులు,కార్లు తదితర వాహనాలకు గిరాఖీ పెరిగింది. ఇదే సమయంలో ఛార్జీల భారం సైతం రెట్టింపైంది. తెలంగాణ,ఏపీ మధ్య ఆర్టీసి అంరాష్ట్ర బస్సు సర్వీసులను పునరుద్దరించక పోవడంతో ప్రైవేట్ ఆపరేటర్లు పండుగ చేసుకుంటున్నారు. హైదరాబాద్‌నుంచి విజయ వాడ, గుంటూరు, ఏలూరు, కాకినాడ, విశా ఖ, కడప, చిత్తూరు, తిరుపతి, కర్నూలు ప్రాంతాల ప్రైవేట్ బస్సుల్లో ఛార్జీలు రెట్టింపు వసూలు చేస్తున్నారు. విజయ వాడకు సాధారణ రోజుల్లో రూ.450 ఉంటే ఇప్పుడు 700వరకు వసూలు చే స్తున్నారు. సాధారణ రోజుల్లో కాకినాడ, విశాఖ వంటి దూరప్రాంతాలకు ఏసి బ స్సుల్లో రూ.1200వరకు ఛార్జీ ఉంటుంది. ఇప్పుడు అంది 1800దాటింది. తెలంగాణలోని జిల్లాలకు వెళ్లే ప్రయాణికులు సొంతవాహనాల్లో వెళ్లేందుకు మొగ్గుచూపుతున్నారు. టూవీలర్, ఫోర్ వీలర్ వాహనాల్లో సొంతూర్లకు బయలుదేరుతున్నారు. సొంతవాహనాలు లేనివారు సైతం చిన్నచిన్న టాక్సీలను అద్దెకు తీసుకుని వెళ్తున్నారు.

# దుర్గం చెరువు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్**



దుర్గం చెర్వు ప్రాంతంలో పర్యటిస్తున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తదితరులు

**హైదరాబాద్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** దుర్గం చెరువును తెలంగాణలో ఒక ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేయడానికి చేపట్టిన పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులు, ఎస్ఎన్‌డిపి, లేక్స్ విభాగాలతో రహేజా ఐటీ పార్క్ (హైదరాబాద్) ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులకు సూచించారు. బుధవారం కమిషనర్ ఆర్.వి. కర్ణన్ దుర్గం చెరువును పరిశీలించి, చెరువు ప్రొటెక్షన్ పనులతో పాటు ప్రతిపాదిత అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. చెరువులోకి మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో పరిసర కాలనీలు ముంపు బారిన పడకుండా ఉండేందుకు చెరువు నీటి మట్టాన్ని నీగిలి కంటే తక్కువగా ఉంచాలని లేక్స్ విభాగానికి ఆదేశాలు ఇచ్చారు. కమిషనర్ ప్రోత్సాహంతో రహేజా ఐటీ పార్క్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పథకం కింద దుర్గం చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులకు నిధులు సమకూర్చడానికి ముందుకొచ్చింది. రెండు సంవత్సరాల పాటు చెరువును సంరక్షించడానికి ఆ సంస్థ బాధ్యత తీసుకుంది. ఇందులో భాగంగా చెరువు చుట్టూ కంచె ఏర్పాటు, నిరంతర శుభ్రపరిచే చర్యలు, నీటిమొక్కలు, తేలియాడే వ్యర్థాలను తొలగించడం, అలాగే వాకింగ్ ట్రాక్, సైక్లింగ్ ట్రాక్, ల్యాండ్‌స్కేపింగ్, పచ్చదనం ఏర్పాటుతో ప్రజలకు సౌకర్యాలు కల్పించనున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.వి. కర్ణన్, రహేజా ప్రతినిధులను పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. అలాగే ఎస్ఎన్‌డిపి, లేక్స్ విభాగాలను కూడా లేక్ ప్రొటెక్షన్,అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.క్షేత్ర పరిశీలనలో జిహెచ్ఎంసి కమిషనర్ వెంట హెచ్.ఎమ్.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, శేరిలింగంపల్లిజోనల్ కమిషనర్ బోర్కడే హేమంత్ సహదేవ్ రావు, జీహెచ్ఎంసీ ఎస్.ఇ. శంకర్ నాయక్, రహేజా గ్రూప్ నుండి బాలరాజు, జీహెచ్ఎంసీ ఇ.ఇ. శిరీష, సీజీఎంపద్మజ, లేక్స్ విభాగం డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగదీష్‌లు ఉన్నారు.

# 150మందికేనా ?

**-9గంటల్లోపే ఇందిరమ్మ క్యాంటీన్లు క్లోజ్ -ప్రారంభమైన మూడురోజే చాలా మందికి నిరాశ**

**-కొన్ని ప్రాంతాల్లో కేవలం 250 మందికే టిఫిన్**




**హైదరాబాద్, అక్టోబరు 1,ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో నివాసం ఉండే పేదలు, రోజు వారి కూలీలకు తక్కువ ధరకే కడుపు నిండా భోజనం అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం జీహెచ్ఎంసీ పరిధిలో ఇందిరమ్మ క్యాంటీన్లు తెరిచింది. మధ్యాహ్నం భోజనం, ఉదయం అల్పాహారం ఏదైనా సరే ఇక్కడ కేవలం 5 రూపాయలకే లభిస్తుంది. ఇప్పటికే మధ్యాహ్నం అందించే భోజనానికి మంచి ఆదరణ అభిస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకున్న తెలంగాణ సర్కార్.. మధ్యాహ్నం భోజనం మాదిరే ఉదయం టిఫిన్ కూడా రూ.5కే అందించేందుకు ముందుకు వచ్చింది. ఇందుకోసం నగరంలోని పలు ప్రాంతాల్లో ఇందిరమ్మ క్యాంటీన్లను తెరిచారు. గత మూడు రోజుల క్రితమే వీటిని ప్రారంభించారు. పేదల కడుపు నింపడం కోసం తీసుకువచ్చిన ఈ క్యాంటీన్లు.. వారికి మాత్రం నిరాశనే మిగుల్చుతున్నాయి. పాపం పేదవారు టిఫిన్ కోసం ఇందిరమ్మ క్యాంటీన్ వద్దకు వచ్చి.. అయిపోవడంతో నిరాశగా వెనుదిరుగుతున్నారు. క్యాంటీన్లు ప్రారంభమైన మూడోరోజే ఇలాంటి పరిస్థితి తలెత్తడం గమనార్హం. మూడు రోజుల క్రితం ప్రారంభమైన ఇందిరమ్మ క్యాంటీన్లలో మొదటి రోజు పేదలకు నోరురించే టిఫిన్లు రుచి చూపించారు. అయితే అది ఒక్క రోజు సంబురంగానే నిలిచింది. తొలి రోజు వచ్చిన వారందరికీ టిఫిన్లు అందించిన ఇందిరమ్మ క్యాంటీన్లలో రెండో రోజు రివర్స్ సీన్ కనిపించింది. మంగళ, బుధవారం కేవలం ఒక్క టిఫిన్ మాత్రమే వడ్డించగా.. అది కూడా కేవలం 150 మందకి మాత్రమే వడ్డించారు. ఆ తర్వాత మూసేశారు. దీంతో ఉదయం 9 గంటలలోపు వచ్చిన వారికి టిఫిన్ దొరక్కపోవడంతో వారు నిరాశగా వెనుదిరిగారు.

నగరంలోనే పలు ప్రాంతాల్లో రెండో రోజు ఇదే పరిస్థితి కనిపించింది. తక్కువ ధరకే టిఫిన్ చేద్దామని వచ్చిన వారు.. ఇందిరమ్మ క్యాంటీన్లు మూసి వేయడంతో నిరాశగా వెనుదిరి గారు. అయితే రోజుకు కనీసం రెండు టిఫిన్లు.. మధ్యాహ్నం భోజనంలో మరో కూర వడ్డిస్తే బాగుటుందని జనాలు అభిప్రాయపడుతున్నారు.

## తప్పుడు కేసులకు భయపడేది లేదు : కార్తిక్‌రెడ్డి

**- బిఆర్ఎస్ కార్యకర్తలకు పూర్తి అండగా ఉంటామని భరోసా**



మణికొండలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేత కార్తిక్‌రెడ్డి.

**నార్సింగి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ నాయకులపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పెట్టించే తప్పుడు కేసులకు భయపడేది లేదని, చట్టపరంగా ఎదుర్కొంటామని బిఆర్ఎస్ ఇంచార్జ్ పి.కార్తిక్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మణికొండలోని వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు ఉపేంద్రనాథ్‌రెడ్డిని పరామర్శించి, అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కార్తిక్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు మార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ హుందాతనంగా వ్యవహరించకుండా, తన వెంట పార్టీ మారని బిఆర్ఎస్ నాయకులపై కక్షకట్టారని ఆరోపించారు. ఇటీవల వెంకటేశ్వర కాలనీలో జరిగిన తోపులాటకు ఉపేంద్రనాథ్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేకున్నా తప్పుడు కేసులు పెట్టించి, భయపెట్టాలని చూడడం సిగ్గుచేటన్నారు. ఉపేంద్రనాథ్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో మణికొండలో పెద్ద ఎత్తున ప్రచారం చేసి ప్రకాశ్‌గౌడ్‌కు ఓట్లు వేయించారని, అయినా అతడిని ఇబ్బందులకు గురి చేయడం శోచనీయమైన అంశమన్నారు. ఇలాగే శంషాబాద్‌లోని ఓ నాయకుడిపై కూడా తప్పుడు కేసులు పెట్టించి వేధిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ బిఆర్ఎస్ నాయకులపై, కార్యకర్తలపై కక్ష్యకట్టి తప్పుడు కేసులు పెడుతున్నారని, ఈ విషయంను నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఉప ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పితీరుతారన్నారు. అభివృద్ధి కోసం పార్టీ మారినట్లు బుకాయిస్తున్న ప్రకాశ్ గౌడ్ రాజేంద్రనగర్‌కు దక్కాల్సిన మెట్రో ప్రాజెక్టును సీఎం రేవంత్‌రెడ్డి తరలించుకుపోయినా ఎందుకు అడ్డుకోలేకపోయారని ప్రశ్నించారు. మణికొండ, నార్సింగి, బండ్లగూడ, రాజేంద్రనగర్, శంషాబాద్ మున్సిపాలిటీలలోని ప్రజల ఆస్తుల విలువ గణనీయంగా పెరిగేదని, ఇంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టును తిరిగి తీసుకువస్తే అభివృద్ధి కోసం ప్రకాశ్‌గౌడ్ పార్టీ మారినట్లు తాము అంగీకరిస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టును తిరిగి తీసుకు వచ్చందుకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కార్తిక్‌రెడ్డి స్పష్టం చేశారు. మణికొండలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన బాధ్యతను ఎమ్మెల్యే తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మణికొండ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాంగోపాల్‌పేట పోలీసు స్టేషన్ పరిధిలో దారుణం

**-ద్విచక్రవాహనానికి డిసిఎం తగిలిన ఘటనలో బాలుడు మృతి**

**బేగంపేట అక్టోబరు 1,ప్రభాతవార్త**

ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇరువురు చిన్నారుల ను డీసీఎం వాహనం ఢీ కొన్న ఘటనలో ఒక బాలుడు అక్కడి కక్కడే మృతి చెందాడు.మరో బాలుడు స్వల్ప గాయాలతో బయట పడిన సంఘటన బుధవారం సాయంత్రం రాంగోపాల్‌పేట పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.బేగంపేట పాటిగడ్డకు చెందిన అబ్దుల్ రెహాన్ ,సయ్యద్ జాన్ లు బుధవారం రాంగోపాల్‌పేట పోలీసు స్టేషన్ పరిధిలోని మహాత్మాగాంధీ బొమ్మ సమీపంలోని దుకాణానికి వెళ్లి వచ్చే క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.అబ్దుల్ రెహాన్ మహాత్మాగాంధీ విగ్రహం సమీపంలోని ఓ దుకాణంలో పనిచేస్తున్నాడు.బుధవారం పాటిగడ్డ నుంచి హోండా యాక్టివాపై రెహాన్‌తో పాటు సయ్యద్ జాన్ ని ఎక్కించుకుని వెళ్లాడు.వారు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని పక్కగా వచ్చిన డీసీఎం హ్యాండిల్ కు ఢీ కొట్టడంతో బ్యాలెన్స్ కోల్పోయింది.దీంతో వెనుక కూర్చున్న సయ్యద్ జాన్ (10) డీసీఎం చక్రాల కింద పడి అక్కడి కక్కడే మృతి చెందాడు. ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న అబ్దుల్ రెహాన్ స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. ఈ ఘటనపై సయ్యద్ జావీద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృత దేహాన్ని గాంధీ మార్చురీకి తరలించామని,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గంగాధర్ తెలియజేసారు.



నవరాత్రి ఉత్సవాలు ముగిసిన సందర్భంగా అమ్మవారి విగ్రహల నిమజ్జనం కోసం ట్యాక్ బండ్ నెక్లెస్‌రోడ్డులో ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

## చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మ వారి పల్లకి శోభాయాత్ర



చార్మినార్ పరిసర ప్రాంతాలలో చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారి పల్లకి శోభా యాత్ర

**చార్మినార్,అక్టోబరు 1 ప్రభాతవార్త :** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా బుధవారం హైదరాబాద్ పాతబస్తీలో అత్యంత వైభవంగా చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారి పల్లకి శోభా యాత్ర జరిగింది. చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం నుంచి ప్రారంభమైన అమ్మ వారి పల్లకి శోభా యాత్ర గుల్జారాహౌస్, చార్‌కమాన్, ఉర్దూగల్లీ, మామాజుమ్లా పాఠక్ తో పాటు పలు ప్రాంతాలలో కొనసాగిన అనంతరం తిరిగి మందిరానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో మందిరం ట్రస్టీ శశికళ పాల్గొన్నారు.

## కట్టమైసమ్మ ఆలయంలో చండీహోమంలో మంత్రి దామోదర రాజనర్సింహ



**బేగంపేట అక్టోబరు 1,ప్రభాతవార్త**

దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం బేగంపేట శ్రీకట్ట మైసమ్మ అమ్మ వారి ఆలయంలో అమ్మ వారు శ్రీమహిషాసుర మర్ధిని గా దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయంలో చండీయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ అమ్మ వారి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి కి ఆలయ ఈ ఓ ఎం.విఠలయ్య, ఆలయ ఫౌండర్ ఛైర్మన్ చెక్కల సుభాష్ ముదిరాజ్‌లు ఘనంగా స్వాగతం పలికి పూజలు నిర్వహింపజేసారు.ఘనంగా సత్కరించారు.ఆలయంలో నిర్వహించిన చండీయాగంలో మంత్రి దామోదర రాజ నర్సింహ పాల్గొని పూజలు నిర్వహించారు.పూజల అనంతరం మంత్రికి ఈ ఓ,ఫౌండర్ ఛైర్మన్లు ప్రసాదాలను అందించారు.ఆలయం లో బుధవారం అమ్మ వారిని దర్శించుకుని చండీ యాగంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసారు.

# బతుకమ్మకుంట బాధ్యత మీరే చూడాలి

**-హైడ్రా కమిషనర్‌కు వి.హెచ్ వినతి**




రంగనాథ్‌కు వినతిపత్రం ఇస్తున్న విహెచ్, లక్ష్మణ్‌యాదవ్, నారాయణస్వామి తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు1,ప్రభాతవార్త:** "అంబర్‌పేట్‌లో బతుకమ్మకుంటను బాగా అభివృద్ధి చేశారు. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దీంతో ఈప్రాంత రూపురేఖలు మారిపోయాయి. బతుకమ్మ నిర్వాహణ బాధ్యతను కూడా హైడ్రా తీసుకోవాలి " అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హనుమంతరావు గారు కోరారు. ఈమేరకు బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. కబ్జాల చెర నుంచి బతుకమ్మ కుంటను కాపాడడం.. చెరువుగా అభివృద్ధి చేయడం.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు ప్రారంభించడం ఇలా అన్ని కార్యక్రమాలు ఎంతో వైభవంగా జరిగాయని.. ఈ విషయంలో హైడ్రా చేసిన కృషి అభినందనీయమని వీహెచ్ అన్నారు. బతుకమ్మకుంటను అభివృద్ధి చేసి వదిలేశారు అనే అపవాదు రాకుండా దీని పరిరక్షణ బాధ్యతను హైడ్రా తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. లేని పక్షంలో ఇక్కడ ప్రస్తుతతం ఉన్న ఆహ్లాదకర వాతావరణం దెబ్బతింటుందని అన్నారు.

### బోటు షికారు కొనసాగించండి..

బతుకమ్మకుంట ఇప్పుడు పర్యాటక ప్రాంతంగా మారిందని ప్రారంభోత్సవం నాటి నుంచి నేటి వరకూ అక్కడ ప్రతి రోజు సాయంత్రం సందడి వాతావరణం నెలకుంటోందని.. వందలాది మంది వచ్చి బతుకమ్మ ఆడారన్నారు. వచ్చే ఏడాది మరింత వైభవంగా బతుకమ్మ ఆటలు ఆడుతారని.. ఈ నేపథ్యంలో చెరువు అందాలు ఏమాత్రం దెబ్బతినకుండా చూడాలని కోరారు. ప్రస్తుతం బతుకమ్మ కుంటలో ఉన్న బోటు షికారును కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. చెరువును చూడడానికి స్థానికేతరులు కూడా వస్తున్నారన్నారు. బతుకమ్మ కుంట సందర్శన, వ్యాయామ సమయాలను కూడా నిర్దేశించాలని కోరారు. ఆ సమయాలను గేటుపై పెట్టి.. నిరంతరం వాచ్‌మ్యాన్‌లు ఉండేలా చూడాలన్నారు. గతంలో ఇక్కడ చెత్త సేకరణ ఆటోలు పార్కింగ్ చేసేవారని.. వారికి ప్రత్యామ్నాయ పార్కింగ్ ఏరియా చూపించాలని కోరారు. అలాగే బతుకమ్మ కుంట సందర్శనకు వచ్చిన వాహనదారులు కూడా ఇష్టానుసారం వాహనాలను పార్కింగ్ చేయకుండా నియంత్రించాలని సూచించారు. హైడ్రా కమిషనర్‌ను కలిసిన వారిలో స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్.లక్ష్మణ్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ పుల్ల నారాయణస్వామి తదితరులు ఉన్నారు.

## దుర్గాభవాని మాత ఆలయంలో ఏఈ పూజలు



**అత్తాపూర్ అక్టోబరు1,ప్రభాతవార్త :** పండుగలు మతసామరస్యాన్ని ప్రతిబింబిస్తాయని గగన్‌పహడ్ విద్యుత్ శాఖ ఏఈ రవీందర్ పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ మధుబన్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ దుర్గాభ వాని మాత ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విద్యుత్ శాఖ ఏఈ రవీందర్ దుర్గాభవాని మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మావారి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏఈని సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ,విద్యుత్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జలమండలిలో ఘనంగా ఆయుధ పూజ



జలమండలిలో ఆయుధపూజలు నిర్వహిస్తున్న మొగుళ్ళ రాజీరెడ్డి

**సైఫాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** పనిముట్లు వాడకం మానవ జీవనంలో భాగమైనందుకు ఆయుధపూజ ఆరాధన పూర్వకాలం నుంచి ఆచరించడం జరుగుతున్నదని ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్.బి.ట్రేడ్ యూనియన్స్ జెఎసి ఛైర్మన్ మొగుళ్ళ రాజీరెడ్డి చెప్పారు. కార్మికులు వారి జీవనం కోసం వడే పనిము ట్లు ఆయుధాల్లాంటివని తెలిపారు. దసరా పండుగను పురస్కరించుకుని జెఎసి ఆధ్వర్యంలో బుధవారం జలమండలి, నారాయణగూడ సెక్షన్‌లలో అమ్మవారికి ప్రత్యేకంగా ఘనంగా ఆయుధ పూజలు నిర్వహించిన సంద ర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికులే కాకుండా పలు రంగాల వారు వివిధ పనిముట్లుకు విజయదశమిన పురస్కరించుకుని పూజలు నిర్వహిం చడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు రాఘవేంద్రరాజు, ఆలీ, శ్రవణ్‌కుమార్, బి.దేవేందర్, ఎం.రాజా, బి.శంకర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల, ఉప ఎన్నికల్లో ఎన్‌డిఎస్ఎఫ్ పోటీ



అభివాదం చేస్తున్న కూటమి ప్రతినిధులు

**సైఫాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న స్థానిక సంస్థలో, 11 అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికల్లో జాతీయ ప్రజాస్వామిక లౌకిక కూటమి (ఎన్‌డిఎస్ఎఫ్) ఉమ్మడిగా పోటీ చేయాలని కూటమి నూతన జాతీయ ఛైర్మన్ వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై జనవరి 26వ తేదీన 'చలో రాజ్‌భవన్' ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇటీవల జరిగిన ఎన్‌డిఎస్ఎఫ్ మహాసభలో పై అంశాలపై తీర్మానం చేయడం జరిగిందని బుధవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తెలిపారు. ఈ మహాసభలో జరిగిన నూతన కూటమి నూతన కమిటీని ఆయన ప్రకటించారు. కూటమికి మూడోవసారి జాతీయ ఛైర్మన్‌గా వడ్లమూరి కృష్ణస్వరూప్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అలాగే కార్యనిర్వాహక ఛైర్మన్‌లుగా డా.వి.ఎల్.రాజు, జె.ఎస్.రావు, ఎమ్.బి.అశోక్‌చక్రవర్తి, ప్రధాన కార్యదర్శులుగా పి.రాజలింగం, ఎస్.అశోక్‌కుమార్, షేక్ భాషా, ఉప-అధ్యక్షులుగా పుల్లూరి వెంకట రాజేశ్వరావు, సి.హెచ్.రోజాలీలా, గంధం శంకర్, జాతీయ అధికార ప్రతినిధులుగా కొల్ల సుధాకర్, గోత్రల శ్రీనివాస్, లీగల్ సెల్ కన్వీనర్‌గా కె.శరత్‌కుమార్ ఎన్నికైనారని ఆయన వివరించారు.

## అంబరాన్నంటి విజయదశమి-దసరా సంబరాలు



జ్యోతిప్రకాసనంచేసి బతుకమ్మ, దసరా సంబరాలను ప్రారంభిస్తున్న అతిథులు, నిర్వాహకులు

**రవీంద్రభారతి, అక్టోబరు 1 ప్రభాతవార్త :** శరన్నవరాత్రులను పురస్కరించుకొని అమ్మవారి వివిధ అలంకారాల దివ్యదర్శనాలతో విజయదశమి దసరా సంబరాలు భక్తిప్రపత్తులు, పూజాది కార్యక్రమాలతో అంబరాన్నంటాయి. ఈమేరకు సాహితి కళాసేవా సమితి ఆధ్వర్యంలో బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో విజయదశమి పురస్కారాల ప్రదానోత్స వం వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథుల చేతులమీదుగా జ్యోతిప్రకాసనం కావించి వివిధ విభాగాల్లో విశేష కృషిచేస్తున్న సాహిత్యకారులు, కవులు, రచయితలు, సమాజ సేవలకులు, గాయకులు 30మందిని ఘనంగా సత్కరించి విజయదశమి 2025 పురస్కారాలను ప్రదానచేసి అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మహిళామణులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆటపాటలతో అలరించి ఆహుతులను భక్తిమార్గంలో పయనింపజేసి తన్మయుల్ని చేశారు.కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా అంజనీ కుమారి, బద్ధం రఘువీర్‌రెడ్డి,రాంకీ,సేవాసమితి అధ్యక్షులు స్వప్న కిషోర్ పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మతల్లి విగ్రహ ఆవిష్కరణ సంబరాలు



బతుకమ్మతల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన నాయకులు

**నిజాంపేట్, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** బతుకమ్మ పండుగ సందర్భంగా బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతినగర్ మాజీ ఉపసర్పంచ్ సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్రెడ్డి,వ్యవసాయ శాఖ డైరెక్టర్ మరికంటి భవాని, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిలు ఆవిష్కరణలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలు, బాలికలు పాల్గొని బతుకమ్మను ఆడిపాడి సంబురాలు ఘనంగా నిర్వహించారు.

# మహిషాసురమర్ధినిగా అమ్మ వారు

### -అమ్మ వారిని దర్శించుకుని చండీహోమంలో పాల్గొన్న శైలజారామయ్యర్



అమ్మ వారిని దర్శించుకుని చండీహోమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ కమీషనర్ శైలజారామయ్యర్.

**బేగంపేట అక్టోబరు 1,ప్రభాతవార్త**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సికింద్రాబాద్ శ్రీఉజ్జయిని మహాకాళి అమ్మ వారి ఆలయంలో బుధవారం శ్రీమహిషాసుర మర్ధిని దేవి గా అమ్మ వారు భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ కమీషనర్ శైలజా రామయ్యర్ శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మ వారి ఆలయాన్ని సందర్శించి మహిషాసుర మర్ధినీ దేవి అమ్మ వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి ఆమెతో పూజలు నిర్వహింపజేసి తీర్థ ప్రసాదాలను అందించారు.శైలజా రామయ్యర్ చండీహోమము,పూర్ణాహుతి హోమాలలో పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలోని గోశాలను సందర్శించి లేగ దూడలకు ఆమె ఆహారాన్ని స్వయంగా అందించారు. ఈ సందర్భంగా అమ్మ వారి ఆలయాన్ని రంగు రంగుల పూలతో సుందరంగా అలంకరించారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చండీహోమం,పూర్ణాహుతి హోమం నిర్వహించారు.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మ వారికి పూజలు నిర్వహించడంతో పాటు హోమం లో పాల్గొన్నారు.భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసారు.

# పర్యాటకులను ఆహ్వానిస్తున్న గోవా సంస్కృతి : జయేష్ రంజన్



గోవా ప్రతినిధులకు అవార్డును ప్రదానం చేస్తున్న జయేష్ రంజన్

**సైఫాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** ఎల్ల వేళల్లో పర్యాటకులను వైవిధ్యంతో అహ్లాదకరంగా ఉండే గోవా సంస్కృతి స్వాగతించడం అభినందనీయమని తెలంగాణ ప్రభుత్వ యువజనాభివృద్ధి, రాష్ట్ర పర్యాటక, సంస్కృతి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ చెప్పారు. నగరంలో రెండు రోజుల పాటు జరిగిన 'ట్రావెల్ టూరిజం ఫెయిర్ (టిటిఎఫ్) హైదరాబాద్-2025' కారర్యక్రమంలో 'సిర్పరిచ్యువల్ టూరిజం ఇనిషియేటివ్' అవార్డును గోవా టూరిజంకు జయేష్ రంజన్ ప్రదానం చేశారు. ఈ అవార్డును గోవా టూరిజం తరపున పర్యాటక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జయేష్ కంకోంకర్, గోవా టూరిజం డెవలఫ్‌మెంట్ కార్పోరేషన్ సీనియర్ మేనేజర్ విశేష్ జి.నాయక్, పర్యాటక శాఖ ఐఎ సచిన్ గడ్ అందుకున్నారు. ఈ సందర్భంగా గోవా పర్యాటక శాఖ మంత్రి రోహన్ ఎ.ఖౌంట మాట్లాడుతూ ప్రతి పర్యాటకుడు గోవా సంస్కృతి, సంప్రదాయాలు, సహజ సౌందర్యానికి ముగ్ధులయ్యేలా అనుసంధానం చేయడమే తమ లక్ష్యమన్నారు. గోవా పర్యాటక శాఖ డైరెక్టర్ కేదార్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రముఖులతో కలిసి రాష్ట్రాల పర్యాటకాన్ని సంయుక్తంగా ప్రచారం చేసే ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం చాటి చెప్పిందన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధం కండి



ప్రసంగిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య

**హైదరాబాద్ అక్టోబరు 1 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి బీసీ అభ్యర్థులు సిద్ధంగా కండి అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. బుధవారం విద్యానగర్‌లోని బి.సి భవన్ లో 18 బి.సి సంఘాల సమావేశం ఆర్.కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో సుదీర్ఘంగా 42శాతం దిసర్వేషన్లు రక్షించుకోవడానికి వ్యూహంపై చర్చించారు. బీసీలు ఎన్నో పోరాబాలు ఉద్యమాలు చేసిన తర్వాత 42 శాతం రిజర్వేషన్లు సాదించాం సదుత్వం స్పందించి జీవో నెంబర్ 9 జారీ చేశారు. దీని ప్రకారం ఎన్నికలు జరపడానికి రాజీలేని పోరాటం చేసి దీన్ని కాపాడుకుందాం. ఈ 42 శాతం రజర్వేషన్లకు చట్టబద్ధత, న్యాయబద్ధత, రాజ్యాంగబద్ధత ఉంది. చాలామంది కొందరు రిజర్వేషన్లు గిట్టని దీనికి 50 శాతం సీలింగ్ ఉందని చెప్పి ప్రజలలో ప్రచారం చేస్తున్నారు. చీకటిక బీసీ ప్రజలకు న్యాయమైన వాటా వస్తుందంటే కొందరు కోర్టుకు పోయి అడ్డు కోవడానికి కుట్రలు చేస్తున్నారు. దీన్ని గట్టిగా ప్రతిఘండిస్తు న్నామని హెచ్చరించారు.అనవసరంగా రిజర్వేషన్లు వ్యతిరేకించి గ్రామాలలో శాంతియుత వాతావరణం చెదగొట్టొద్దు అన్నాడు. ఇప్పుడు స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధి, చట్టబద్ధత, న్యాయబద్ధత ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243డి6 ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చినపుడు 50 శాతం సీలింగ్ గుర్తుకు రాలేదా?, బీ.సి రిజర్వేషన్లు ఇచ్చేటప్పుడు 50 శాతం సిలింగ్ గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. ఈ సమవేశంలో గుజ్జ కృష్ణ, సి. రాజేందర్, కోలా జనార్ధన్, బర్క్ కృష్ణ, కోట్ల శ్రీనివాస్, జిల్లపల్లి అంద మనికంఠ, రాజు నేత, అనంతయ్య, మోదీ రాందేవ్, గోరిగె మల్లేష్ యాదవ్, నిమ్మల వీరన్న, బి. కృష్ణ యాదవ్, కూనూరు నర్సింహ గౌడ్, ముత్యం వెంకన్న గౌడ్ టీఆర్ చంద్ర నిరంజన్ పాల్గొన్నారు.

## నేటి నుంచి హైదరాబాద్‌లో ప్రైమ్ వాలీబాల్ లీగ్

### ఆరంభ పోరులో కాలికట్‌తో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్‌ఢీ




సమావేశంలో వివిధ జట్ల కెప్టెన్లు

**హైదరాబాద్, అక్టోబర్ 1,ప్రభాతవార్త:**

దేశవ్యాప్తంగా వాలీబాల్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) నాలుగో సీజన్‌కు రంగం సిద్ధమైంది. పది జట్లు బరిలో నిలిచిన ఈ మెగా లీగ్ హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా గురువారం నుంచి సందడి చేయనుంది. తొలి రోజు ఆతిథ్య హైదరాబాద్ బ్లాక్ హాక్స్, డిఫెండింగ్ చాంపియన్ కాలికట్ హీరోస్ జట్ల మధ్య జరగనున్న హోరాహోరీ మ్యాచ్‌తో టోర్నమెంట్ ప్రారంభం కానుంది. సొంత గడ్డపై బరిలోకి దిగుతున్న హైదరాబాద్ బ్లాక్ హాక్స్‌కు బ్రెజిల్ ఆటగాడు పాలో లమోనీర్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా, పటిష్టమైన కాలికట్ హీరోస్‌కు అనుభవజ్ఞుడైన మోహన్ ఉక్రపాండియన్ నాయకత్వం వహిస్తున్నాడు. ఈ సీజన్ ప్రారంభాన్ని పురస్కరించుకుని బుధవారం హైదరాబాద్‌లో నిర్వాహకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లీగ్ సహవ్యవస్థాపకుడుబేస్‌లైన్ వెంచర్స్ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ తుహిన్ మిశ్రా, లీగ్ సీఈఓ జాయ్ భట్టాచార్య, టైటిల్ స్పాన్సర్ ఆర్ ఆర్ కేబుల్ గ్లోబల్ డైరెక్టర్ కీర్తి కాబ్రా, ఆర్ఆర్ కేబుల్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ శిశిర్ శర్మ, స్కాపియా వ్యవస్థాపకుడు అనిల్ గోటేటి తో పాటు పది ఫ్రాంచైజీల కెప్టెన్లు హాజరయ్యారు. కెప్టెన్ల ధీమాఆరంభ మ్యాచ్‌లో తలపడనున్న ఇరు జట్ల కెప్టెన్లు గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు

## సిటీ కాలేజీ వద్ద రాక్ పైథాన్ కలకలం

### భారీ పామును చూసి ఆందోళన చెందిన స్థానికులు

**హైదరాబాద్, అక్టోబరు 1,ప్రభాతవార్త:**

హైదరాబాద్ నగరం గుండా ప్రవహించే మూసీ నదికి ఇటీవల వరద పోటెత్తిన సంగతి తెలిసిందే. గత 30 ఏండ్లలో ఎన్నడు లేనంత వరద మూసీకి వచ్చింది. దీంతో మూసీ నది ఉధృతంగా ప్రవహించింది. ఈ క్రమంలో మూసీ నది పరివాహక ప్రాంతాల్లో పాములు, తేళ్లు, ముంగిసలు ప్రత్యక్షమయ్యాయి. పలు కాలనీల్లోకి పాములు, ముంగిసాలు, తేళ్లు, పైథాన్లు, మొసళ్లు చేరుకుని భయానక వాతావరణాన్ని సృష్టించాయి. తాజాగా హైకోర్టు సమీపంలో ఉన్న ప్రభుత్వ సిటీ కాలేజీ వద్ద ఇవాళ రాక్ పైథాన్ కలకలం సృష్టించింది. భారీగా ఉన్న ఈ పామును చూసి స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పైథాన్‌ను గమనించి స్నేక్ క్యాచర్‌కు సమాచారం అందించారు. భయంకరంగా ఉన్న రాక్ పైథాన్‌ను స్నేక్ క్యాచర్ బంధించాడు. అనంతరం దాన్ని అటవీశాఖ అధికారులకు అప్పగించారు.కిషన్‌బాగ్, మహమ్మద్ నగర్, బహదూర్ పురా, అసదాబ్ నగర్, శంకర్ నగర్, మూసానగర్, రసూల్ పురా, చాదర్ ఘాట్ ఏరియాల్లో కూడా పాములు, తేళ్లు కలకలం సృష్టించాయి. మూసీకి వరద తగ్గిన తర్వాత జనావాసాల్లోకి పాములు, తేళ్లు రావడంతో జనాలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అసద్ బాబా నగర్ ఏరియాలో తొలిసారిగా ముంగిసాను చూసినట్లు స్థానికుడు షకీల్ పేర్కొన్నాడు. దీనిపై పోలీసులకు సమాచారం అందించామని తెలిపాడు.

## రాణిగంజ్ బస్‌డిపోలో ఘనంగా దుర్గాష్టమి పూజలు



**హైదరాబాద్, అక్టోబరు 1,ప్రభాతవార్త:**

దసరా పండుగను పురస్కరించుకుని బుధవారం రాణిగంజ్ బస్‌డిపోలో దుర్గాష్టమి వేడులను ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయంలో పూజలు నిర్వహించి అనంతరం బస్‌లను అలంకరించి ఆయుధపూజలు చేశారు. ఈకార్యక్రమంలో డ్రైవర్లు యాదగిరి యాదవ్, ప్రభాకర్, కండక్టర్లు చన్నయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ పేరులో మార్పు లేదు

### స్పష్టం చేసిన జిహెచ్ఎంసి ప్రాజెక్ట్స్ వింగ్

**హైదరాబాద్, అక్టోబర్ 01, ప్రభాతవార్త:**

తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ పేరులో ఎలాంటి మార్పు లేదని జిహెచ్ఎంసి ప్రాజెక్ట్స్ వింగ్ తెలిపింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన జారీ చేసింది. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఇప్పటికే ఈ ఫ్లైఓవర్‌కు తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ గా నామకరణం చేస్తూ అమోదం తెలిపింది. ఫ్లై ఓవర్‌కు ఒకవైపు బోర్డ్ ఏర్పాటు పనులు పూర్తి అయ్యాయి. రెండోవైపు బోర్డు ఏర్పాటుకు ఫౌండేషన్ క్యూరింగ్ జరుగుతున్నది. క్యూరింగ్ పీరియడ్ పూర్తి కాగానే రెండు రోజుల్లో రెండో సైడ్ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రాజెక్ట్స్ వింగ్ తెలిపింది. అప్పటి వరకూ ఇప్పటికే ఏర్పాటు చేసిన బోర్డును కప్పి ఉంచామని స్పష్టతనిచ్చింది. రెండోది పూర్తిగా ఇన్‌స్టాల్ అయిన తర్వాత రెండింటిని కలిపి ఒకేసారి ఓపెన్ చేస్తామని తెలిపింది..

## కార్మికుల సంఖ్యను తగ్గిస్తే సమ్మె నిర్వహిస్తాం



కమీషనర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఎండి యూసఫ్, ఎం.నర్సింహ్మా

**సైఫాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టివివిపి) ఆసుపత్రులలో పనిచేస్తున్న కార్మికుల సంఖ్యను తగ్గిస్తే సహించేది లేదని, అవసరమైతే సమ్మెకు సిద్ధమని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ హెచ్చరించింది. గత 6 నెలల నుంచి కార్మికులకు వేతనాలు చెల్లించకుండా ఈ నెలలో అధికారులు విడుదల చేసిన లిస్ట్‌లో కార్మికుల సంఖ్యను తగ్గిస్తూ వేతనాలు విడుదల చేయడం జరిగిందని, దీంతో గత ఆరు నెలల వేతనాలు చెల్లించకుండా ఉండేందుకు అధికారులు, కాంట్రాక్ట్‌ర్లు ప్రయత్నిస్తున్నారని యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎండి యూసఫ్, ఎం.నర్సింహ్మా ఆరోపించారు. ఈ మేరకు బుధవారం పరిషత్ కమీషనర్ డాక్టర్ అజయ్ కుమార్‌కు వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం టెండరు ద్వారా పిలిచి శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటి కార్మికులను నియమించడం జరిగిందని, ఆదే టెండరు ముగిసినప్పటికి నేటికి ఆదే టెండర్లతో ప్రభుత్వం పనులు చేయించుకుంటున్నదని తెలిపారు. ముగిసిన టెండర్ల స్థానంలో కొత్త టెండర్లను పిలవాలని, కార్మికులకు కనీస వేతనం 26 వేలు పెంచాలని, అనేక సార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికి పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కార్మికులకు అన్యాయం చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు.

# సంగీత నృత్యోత్సవం నేత్రపర్వంగా దేవీదర్శనం



జ్యోతిప్రకాసనంచేసి ఉత్సవాలను ప్రారంభిస్తున్న నందినిరెడ్డి, అలేఖ్య, కళాకృష్ణ తదితర అతిథులు

**రవీంద్రభారతి, అక్టోబరు 1 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మూడ్రోజులపాటు జరుగుతున్న బతుకమ్మ సంబరాల్లో భాగంగా తెలంగాణ సంగీత నాటక అకాడమీ నిర్వహణ, అకాడమీ ఛైర్‌పర్సన్ ఆచార్య అలేఖ్య పుంజాల నేతృత్వంలో జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న సంగీత నృత్యోత్సవంలో మూడవ చివరిరోజు బుధవారం రాత్రి దేవీదర్శనం కూచిపూడి నృత్యరూపకం నేత్రపర్వం చేసింది. ఈమేరకు హైదరాబాద్‌కు చెందిన నాట్యగురు ప్రొఫెసర్ అరుణాభిక్షు శిష్యబృందంచే దేవీదర్శనం కూచిపూడి నృత్య రూపకం డిఎస్‌వి.శాస్త్రి గాత్రం, డా. ఎన్.వై.భిక్షు రచన, ప్రొ. భిక్షువు నృత్యదర్శకతనంలో భో శంభో; జెఎస్ఆర్.ప్రసాద్-అరుణభిక్షు భావన, డిఎస్‌వి.శాస్త్రి సంగీతం, అరుణభిక్షు కొరియోగ్రఫీలో ఇషాని; డా. స్మితామాధవ్ గాత్రం, విద్వాన్ ఆర్‌కె.శ్రీరాంకుమార్ సంగీతం, అరుణభిక్షు నృత్యదర్శకత్వంలో సరస్వతి భజన; డా. పట్టూరి నాగరాజు రచన, ఎన్‌జె.భిక్షు సంగీతం, డిఎస్‌వి.శాస్త్రి గాత్రం, అరుణాభిక్షు కొరియోగ్రఫీలో మహిషాసురమర్ధిని శబ్దం తదితర వైవిధ్యభరిత అంశాలను మహతిభిక్షు, ఉదయ్‌కృష్ణ, మహేశ్వర్, రమన్యసాహితీ, ప్రణతి, కెఆర్.ఇంద్రాణి, అనిశెట్టి తదితరులతో కలిసి చక్కగా ప్రదర్శించారు. మురళీ బృందం ఆహార్యం, కోకా విజయలక్ష్మి అలంకరణ, బసవరాజు- బృందం లైటింగ్ ఆకర్షణీయంగా ప్రదర్శనను మరింత రక్తికట్టించింది. శివశంకరరావు స్మారక సేవాసంస్థ కళాకారులచే భక్తి సంగీతం ఆహుతులను ఆధ్యాత్మికలోకంలో పయనింపజేసింది. ముఖ్యఅతిథులుగా హాజరైన సినీదర్శకురాలు నందిని రెడ్డి, అకాడమీ అధ్యక్షురాలు అలేఖ్య పుంజాల, నాట్యగురు డా. కళాకృష్ణ కళాకారులను ఎంతగానో అభినందించి ఘనంగా సన్మానించారు. నేటితో విజయవంతంగా ముగిసిన తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ బతుకమ్మ సంబరాల్లో మూడురోజుల సంగీత నృత్యోత్సవాలు.

# గాంధీజీ జీవితమే సందేశం : పూర్వ జస్టిస్ నాగమారు తిశర్మ



ప్రసంగిస్తున్న సిబిఐ కోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతిశర్మ

**చిక్కడపల్లి, అక్టోబరు 1 ప్రభాతవార్త:** గాంధీజీ జీవితమే సందేశం అని ఆయన జీవిత కాలం అనుసరించిన నియమాలు నేడు అందరూ పాటిస్తే సమాజంలో శాంతి నెలకొంటుంది అని సి బి ఐ న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగ మారుతి శర్మ అన్నారు శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా లలిత కళా వేదిక పై గాన సభ నిర్వాహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు జరిగాయి ముఖ్య అతిథిగా జస్టిస్ నాగ మారుతి శర్మ పాల్గొని మాట్లాడుతూ అహింస సత్యాగ్రహం ఆయుధాలుగా రవి అస్తమించనీ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల్ని లొంగదీసుకున్న గాంధీజీ చరిత్ర భారత్ దేశం వున్నంత కాలం నిలుస్తుంది అని చెప్పారు హిందూ ముస్లిం ఐక్యత కోసం ఆయన ప్రాణ త్యాగం సైతం చేశారు అని అన్నారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో బాలల కథా రచయిత చొక్కాపు వెంకట రమణ పత్రికా రచయిత జయ సూర్య గాయకుడు రామ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు

## మహాలక్ష్మీ నల్ల పోచమ్మను దర్శించుకున్న నార్త్‌జోన్ డిసిపి



,శ్రీమహాలక్ష్మీ నల్లపోచమ్మ అమ్మ వారిని దర్శించుకున్న నార్త్‌జోన్ డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్.

**బేగంపేట అక్టోబరు 1,ప్రభాతవార్త**

దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా బేగంపేట మయూరి మార్గ్ లోని శ్రీమహాలక్ష్మీ నల్ల పోచమ్మ అమ్మ వారి దేవాలయాన్ని నార్త్‌జోన్ డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా డీసీపీ అమ్మ వారికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహకులు గౌరపల్లి లక్ష్మణ్,రమేష్,ఆలయ కమిటీ సభ్యులు బాల త్రిపుర సుందరిదేవి,గోపి,జే.కృష్ణ ,దర్గ కరుణాకర్ తదితరులు డీసీపీ.బేగంపేట ఏసీపీ గోపాల కృష్ణమూర్తిలతో పూజలు నిర్వహింపజేసారు.శాలువా,పూల మాలతో ఘనంగా సత్కరించారు.తీర్థ ప్రసాదాలను అందించారు.

## పురానీహవేలీలో హుదా ఇస్లామిక్ బుక్ ఫెయిర్



హుదా ఇస్లామిక్ బుక్ ఫెయిర్‌లో పాల్గొన్న ఎంపి అసదుద్దీన్ ఓవైసీ,ముస్లిం మత ప్రముఖులు

**యాకుత్‌పుర,అక్టోబరు 1 ప్రభాతవార్త :**

హైదరాబాద్ పాతబస్తీ పురానీహవేలి రదారిలోని హుదా ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన హుదా ఇస్లామిక్ బుక్ ఫెయిర్ (2025)ను ఎఐఎంఐఎం అధ్యక్షులు, హైదరాబాద్ ఎం పి అసదుద్దీన్ ఓవైసీ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షులు హజ్రత్ మౌలానా ఖాలిద్ సైపుల్లా రెహ్మానీలు కలిసి ప్రారంభించారు.అనంతరం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ హుదా ఇస్లామిక్ బుక్ ఫెయిర్ నుతిలకించారు.బుధవారం ప్రారంభమైన బుక్ ఫెయిర్ అక్టోబరు 5వ తేదీ వరకు కొనసాగుతుంది.దేశ వ్యాప్తంగా ప్రసిద్ది గాంచినప్రచురణ కర్తల పుస్తకాలు ప్రదర్శనలో ఉన్నాయి.ఈ కార్యక్రమంలో జమాతే -ఎ- ఇస్లామీ హింద్ నాయబ్ అమీర్ జనాబ్ మాలిక్ మోతీసిమ్ ఖాన్,ఎమిరేట్ మిల్లత్-ఎ- ఇస్లామియా (ఏపి,తెలంగాణ) అమీర్ హజ్రత్ మౌలాన్ హుస్సా ముద్దీన్ సామీ,చార్మినార్ శాసన సభ్యులు మీర్ జుల్ఫికర్ అలీ,ఎమ్మెల్సీ మీర్జా రియాజుల్ హసన్ ఎఫెంది,ఫత్తర్‌గట్టి డివిజన్ కార్పొరేటర్ సోహెల్ ఖాద్రితో పాటు ఇస్లామిక్ పండితులు,మత పెద్దలు పాల్గొన్నారు.

## కార్ఖానా మైసమ్మ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు

**చార్మినార్,అక్టోబరు 1 ప్రభాతవార్త :** పురానాపూల్ గల్బవీధిలోని శ్రీ కార్ఖానా మైసమ్మ దేవాలయంలో అత్యంతవైభవంగా శ్రీ దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలు జరుగుతున్నాయి.భక్తులు అమ్మ వారికి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహిస్తున్నారు.ప్రతీ సంవత్సరం దేవాలయంలో వైభవంగా శ్రీ దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలను జరుపుతున్నామని మందిరం కమిటి ప్రతినిధి సందీప్ గౌడ్ తెలిపారు.శ్రీ దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు సందర్భంగా దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఘనంగా శ్రీదుర్గా మాతాకు పూజలు



శ్రీ మాతా దుర్గాకు పూజలు నిర్వహిస్తున్న ప్రతినిధులు

**సైఫాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** భక్తి, సంస్కృతుల కలబోతగా అత్యంత వైభవంగా నగరంలో బుధవారం నాడిక్కడ ప్రతిష్టాత్మకంగా 'ధడక్-2025' కార్యక్రమాన్ని దేవి సంస్థ చీఫ్ అడ్వైయిజర్ రాజు మాదిపాడేగ, గౌరవ ఛైర్ పర్సన్ ప్రసన్న ఆధ్వర్యంలో మహిళా పారిశ్రామిక వేత్తలు, సాంస్కృతిక ప్రతినిధుల బృందంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భక్తి శ్రద్దలతో శ్రీ మాతా దుర్గా పూజను వైభవపేతంగా చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక, వైస్-ఛైర్ పర్సన్ కళ్యాణి గుడుగుంట్ల, కో-ఫౌండర్ పల్లవి గానళ్ళ, వైస్-ప్రెసిడెంట్ డా.శ్రావంతి తదితరులు

## మూసి వరద బాధితులకు కాలేరు వెంకటేష్ చేయూత



మూసి వరద బాధితులకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే

**హైదరాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** అంబర్‌పేట నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ బుధవారం కార్పోరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, ఎంఆర్‌ఓ అన్వర్ హుస్సేన్‌తో కలిసి గోల్నాక డివిజన్‌లోని అంబేద్కర్‌నగరలో మూసి వరద బాధిత కుటుంబాలను పరామర్శించి బియ్యం, నిత్యావసర వస్తువులను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులు ఎవర్యూ అధైర్యపడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట డిప్యూటి ఎంఆర్‌ఓ బలరాం, అంబర్‌పేట పోలీస్ స్టేషన్ సిఐ కిరణ్‌కుమార , ఎస్ఐ సురేష్, ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి భూపతి లక్షణ్, పార్టీ నాయకులు సురేష్ గౌడ్, జనార్ధన్, రాము, ఆర్.కె.బాబు, పోత్క సంతోష్ కుమార్, వెంకట్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు సనాతన ధర్మానికి ప్రతీకలు

### -ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్



అమ్మవారి మండవంలో పూజలు నిర్వహిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠాజైసింహా, చిక్కడపల్లి సిఐ రాజూనాయక్

**చిక్కడపల్లి, అక్టోబరు 1 ప్రభాతవార్త:**

పండుగలు సనాతన ధర్మానికి ప్రతీకలుగా నిలుస్తాయని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గాంధీనగర్‌లో జైయువసేన అధినేత శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని ఎమ్మెల్యే ముఠాగోపాల్, బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, చిక్కడపల్లి పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాజూనాయక్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్, బిఆర్ఎస్ సీనియర్ నేత ముఠానరేశ్, పున్న సత్యానారాయణ, సాయిచాణఖ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా అమ్మవారికి లలితాదేవి అలంకారం



చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వీధిలో నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంటపంలో లలితదేవి అలంకారంతో అమ్మవారు

**చిక్కడపల్లి, అక్టోబరు 1 ప్రభాతవార్త:**

చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వీధిలో నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవ రాత్రోత్సవాలలో భాగంగా బుధవారం లలితా దేవి అలంకారం తో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్, అధ్యక్షుడు కందూరి కృష్ణ, చంద్రమోహన్ గౌడ్, రాపర్తి రాజగోపాల్, తమ్మనకృష్ణమూర్తి, మోటె కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలు కళ్యాణ ఆనందపీఠాధ్యక్షుడు 'ఆత్మబంధు' ఆచార్య డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ పర్యవేక్షణలో వారి శిష్యబృందం సభ్యులు నాగరాజు శర్మ, సాయినాధశర్మ సహకారంతో నిర్వహిస్తున్నారు. ముఖ్యఅతిథిగా సికింద్రాబాద్ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు పి.సాయిబాబా, కిరణ్‌కుమార్, నల్లెల కిషోన్ నాగనాథ్, ప్రకాశ్, చంద్రమోహన్‌గౌడ్, ఉదయ్‌కుమార్‌గుప్త, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.భక్తులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ ఛైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ అధ్యక్షులు పి.కృష్ణారెడ్డి తదితరులు.

## సదర్ వేడుకలకు పది కోట్ల రూపాయలు మంజూరు చేయాలి

**రాష్ట్ర సదర్ ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు ఎడ్ల హరిబాబుయాదవ్ విజ్ఞప్తి**

**ముషీరాబాద్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** ఈనెలలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున జరగబోయే సదర్ ఉత్సవాలకు తెలంగాణ ప్రభుత్వం పదికోట్ల రూపాయలు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర సదర్ ఉత్సవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల హరిబాబు యాదవ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ముషీరాబాద్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సదర్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించటం అభినందనీయమన్నారు. దీపావళి పండుగ అనంతరం రాజకీయాలకు అతీతంగా ప్రతి సంవత్సరం జరుపుకునే సదర్ ఉత్సవాలను ఈ సంవత్సరం కూడా ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. తనపై నమ్మకంతో సదర్ ఉత్సవసమితి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు అధిష్టానానికి ధన్యవాదములు తెలియచేస్తున్నానని అన్నారు. సదర్ ఉత్సవాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా యాదవులను ఏకతాటిపైకి తీసుకువచ్చి, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో మరింత రాణించే విధంగా తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## ఎల్ఓసీల అందజేత



లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎల్ఓసీలను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని మారేడ్ పల్లికి చెందిన పూజారి కార్తికేయ అనే బాలునికి రూ.6 లక్షల రూపాయలు,పికెట్ రాంనగర్ కు చెందిన దేవరాజన్ కృష్ణవేణికు 1.5 లక్షల రూపాయల విలువగల ఎల్ఓసీలను బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా వైద్య ఖర్చులకోసం నిమ్స్ హాస్పటల్‌కు ఎల్ఓసీలను అందజేయడం జరుగుతుందని, ప్రైవేటు హాస్పిటల్స్ కు వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని, ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** దేవీ నవరాత్రులలో భాగంగా మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బుధవారం బన్సీలాల్ పేట డివిజన్‌లోని హమాలీ బస్తీలో గల శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పద్మారావు నగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, నాయకులు మహేందర్ గౌడ్, రమణ, అంబులెన్స్ సురేష్, ఆలయ నిర్వాహకులు మల్లిఖార్జున్, భీమ్ రావ్, రవి, యాదగిరి, సుభాష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజికవేత్త హరినారాయణరెడ్డికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్



హరినారాయణరెడ్డికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అందజేస్తున్న నరేంద్రగౌడ్, భోగరాజు, నరసింహా, నాని తదితర అతిథులు

**నాంపల్లి, అక్టోబరు 1 ప్రభాతవార్త :** సమాజంలో అట్టడుగు, వెనుకబడిన, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన 6వేల మందికిపైగా నిరుపేదలకు ఉచితంగా వివాహాలు జరిపించినందుకుగాను సుప్రసిద్ధ సామాజికవేత్త డా. కొండూరు హరినారాయణరెడ్డికి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటుదక్కింది. ఈమేరకు సంస్థ హైదరాబాద్ కేంద్ర కార్యాలయంలో నిరాడంబరంగా నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ చీఫ్ కో ఆర్డినేటర్ బింగి నరేంద్రగౌడ్ హరినారాయణరెడ్డిని ఘనంగా సత్కరించి రికార్డ్‌కు సంబంధించిన జ్ఞాపిక, సర్టిఫికెట్, ప్రశంసాపత్రాలను అందజేసి శుభాభినందనలు తెలిపారు. కె.హరినారాయణరెడ్డి గత 48 సంవత్సరాలుగా వివిధ దేవాలయాలల్లో అన్నదానం, పేద విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, మహిళలు, వృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ సామాజిక అంశాల పట్ల యువతలో చైతన్యపరచడం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నారు. వీరి సేవలకు గుర్తింపు, మరింత ప్రోత్సాహకంగా ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రదానం చేసినట్లు నరేంద్రగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ ఫౌండేషన్ అధ్యక్షుడు, సామాజికవేత్త కుసుమ భోగరాజు, సదా నరసింహా, కుసుమ నాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని మోండా డివిజన్ శివాజీ నగర్ లోని శ్రీ వేంకటేశ్వర పెరుమాళ్ ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం నిర్వహించిన రథోత్సవంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్ కు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం రథోత్సవం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ పుణ్యక్షేత్రం కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉండడం అదృష్టమని, ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం ఆనందదాయకంగా ఉందని, నవరాత్రుల సందర్భంగా ఆలయ బ్రహ్మోత్సవాలను ఆలయ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారని వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. అదేవిధంగా కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ రథోత్సవంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ వెంట గణేష్ టెంపుల్ ఛైర్మన్ ప్రభాకర్ యాదవ్, నాయకులు సంతోష్ యాదవ్, వెంకట్రాజు, శేఖర్ ముదిరాజ్,వందన, నాగేష్ యాదవ్, ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు బిజెపి గెలుస్తుంది

**-కాంగ్రెస్ సర్కారు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలం**

**-బిజెపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి.

**హైదరాబాద్ అక్టోబర్ 1,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అధిక స్థానాలు గెలుస్తుందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో అధిక స్థానాలు గెలుపు కోసం రాష్ట్ర పార్టీ సన్నద్ధం చేస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు, సీఎం రేవంత్ రెడ్డి పై తీవ్ర వ్యతిరేకత ఉందని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. ప్రజలకు రక్షణ కల్పించడంలో పోలీస్ శాఖ ఘోరంగా విఫలమైందని, శాంతిభద్రతలు క్షీణించాయన్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు నగర ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారని ప్రభుత్వం ముందుచూపు తో వ్యవహరించలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా అందించడంలో ఘోర వైఫల్యం చెందిందని, తెలంగాణ రైతు సంఘం కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర ఆగ్రహం తో ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్, ఎంపీలు కేంద్రం నుంచి అధిక నిధులు తెస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపా రు.2014 మంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న పథకాలు తెలంగాణ రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలవుతున్నాయని అన్నా రు. జివిస్టి తగ్గింపుతో సామాన్య, మధ్యతరగతి, పేద ప్రజలకు ఎంతో మేలు జరుగు తుందని, వ్యాపారులు కొనుగోలుదారు పండుగ చేసుకుంటున్నారని అన్నారు. తెలంగా ణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి ప్రజల ఆదరణ ఉందని ప్రజలు ఆదరించి అధిక స్థానాలు గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఓ. శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.






## దేవి శరన్నవరాత్రులలో భాగంగా మహా పూర్ణాహుతి

**నిజాంపేట్, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

నిజాంపేట్‌లో వెలసినటువంటి పురాతన శ్రీ కనకదుర్గమ్మ తల్లి ఆలయంలో బుధవారం ప్రథమ అర్చకులు అయినవోలు వెంకట సత్యనారాయణ చార్యులు, అయినవోలు శాండిల్య వారి వేద ఆధ్వర్యంలో మహా పూర్ణాహుతి వేదోత్వంగా జరిపించారు. ఈ మహా పూర్ణాహుతిలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి వారి ధర్మపత్ని, కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి వారి కుమారుడు తరుణ్, లీడర్ కొలన్ నరసింహారెడ్డి వారి ధర్మపత్ని పద్మమ్మలు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో భజన కార్యక్రమాన్ని పీవీ సుబ్బారావు దివ్య గానామృతంతో అమ్మవారి యొక్క భజన కార్యక్రమం అంగరంగ వైభవపెత్తంగా జరిగింది. ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా నిజాంపేట్ లో వెలసినటువంటి పురాతన శ్రీ కనకదుర్గమ్మ తల్లి మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారన్నారు. మహిషాసుర మర్దిని అమ్మవారు సకల కార్యసిద్ధి ఎన్నికలలో విజయాన్ని చేకూరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో



మహా పూర్ణాహుతిలో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

మేకల వెంకటేష్, కొలన్ భద్రారెడ్డిరెడ్డి, బొర్రా అశోక్, కడియాల ఇందిరా, యాదిలాల్, పంగా శ్రీనివాసరావు, విష్ణు వర్ధన్ రెడ్డి, బొర్రా చందు, జగన్ యాదవ్, వరగాని వాసు, కొలన్ లక్ష్మారెడ్డి, సురేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ప్రేమ్ కుమార్, మోతేశ్వరరావు, నాగరాజు యాదవ్, శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, మీసాల శ్రీనివాసరాజు, వెంకట్, భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్యక్రమాల పర్యవేక్షణను బలోపేతం చేయాలి : ఆర్.వి. కర్ణన్

**హైదరాబాద్, అక్టోబర్ 1, 2025,ప్రభాతవార్త:** క్షేత్రస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు ప్రభావవంతంగా జరిగేలా పర్యవేక్షణను బలోపేతం చేయాలనీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో పారిశుధ్య కార్యక్రమాలు అమలుపై కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, ఏసీ శానిటేషన్ రఘు ప్రసాద్ , తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రైమరీ కలెక్షన్‌లో ఉన్న లోటుపాట్లు, జివిపి క్లియరెన్స్, అదనపు బిన్ల ఏర్పాటు, చెత్త సేకరణలో ఉన్న క్షేత్ర సమస్యలుపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...నగరంలో శానిటేషన్ కార్యక్రమాలు ప్రభావంతంగా చేపట్టేందుకు అధికారులు పర్యవేక్షణ పెంచాలని చెప్పారు. చెత్త సేకరణ వాహనాలపై కూడా పర్యవేక్షణ ఉండాలన్నారు. దీర్ఘకాలిక



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్ తదితరులు

సమస్యల పరిష్కారానికి చేసిన పనులను పరిశీలించి, ప్రతిపాదిత నిర్మాణాత్మక పరిష్కారాలను కమిషనర్ సమీక్షిచారు. హైదరాబాద్ నగరంలో స్వచ్ఛత కార్యక్రమాలు మరింత మెరుగుప డాలని, జవాబుదారీతనం, సమయానుకూల చర్యలు, పర్యవేక్షణ పెంచాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

## రేణుక దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న గాంధీ

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** శరన్నవరాత్రుల్లో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్‌లో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన శ్రీ దేవి పీఠం శ్రీ రేణుక దేవి ఆలయంలో మహిషాసురమర్దినిగా కొలువుదీరిన అమ్మవారిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో వైభవంగా చండి హోమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సమ్మారెడ్డి, శ్రీధర్ పంతులు, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, మల్లేష్, యాదగిరి, నాగరాజు, రాజు గౌడ్, పాల్గొన్నారు.

### కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో పూర్ణాహుతి కార్యక్రమం



పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు యామిని దంపతులు

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 1, ప్రభాతవార్త** దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో సుమిత్రానగర్, బాగ్ అమీర్‌లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు యామిని దంపతులు ఆలయంలో నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ మహిషాసురమర్దిని రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారి దివ్యదర్శనాన్ని గావించి దేవి కృపా కటాక్షాలకు పాత్రులు అయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరి ఇళ్లలో సుఖశాంతు లు, ఐశ్వర్యం నెలకొనాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు వేదమం త్రోచరణలతో దంపతులు ఇరువురిని ఆశీర్వదించి ఘనంగా సన్మానం చేశారు. స్థానిక భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### శిల్పా బృందావనంలో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు...



**కూకట్‌పల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త** దుర్గాష్టమి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ లోని శిల్ప బృదావనంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దుర్గాదేవి అమ్మవారిని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సతీ సమేతంగా ధర్శించుకుని కనకదుర్గాదేవి అవతారంలో ఉన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మూసాపేట చిత్తారమ్మ దేవాలయం దగ్గర నవరాత్రి వేడుకలు



అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న రామకృష్ణ

**కూకట్‌పల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త** శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూసాపేట్ శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ తల్లి దేవాలయం దగ్గర శ్రీ మహావీర్ భక్త మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి మండపం దగ్గర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉప్పు రామకృష్ణ ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసి భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహావీర్ భక్త మండలి సభ్యులు, మల్లేష్ నారాయనోల, జిల్లా గోపాల్, గాజుల మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

## అమ్మవారి ప్రత్యేక పూజల్లో మాజీ డిప్యూటీ మేయర్



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ డిప్యూటీ మేయర్

**నిజాంపేట్, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 3 శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో, కేటీఆర్ కాలనీలో ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ మాజీ కార్పొరేటర్ రవి కిరణ్, కేటీఆర్ కాలనీ వాసులు ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలలో అలాగే బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ శ్రీమాతా ఫుడ్ కోర్ట్ యజమాని గడ్డం మహేందర్ ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలలో, నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలో జెఎస్ఆర్ యూత్ సభ్యులు ప్రవీణ్, చరణ్, అభినవ్, వినోద్ వారు ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, ఆవుల జగన్ యాదవ్, నాయకులు మహేందర్ (మున్నా), ఎన్ఎంసి యువజన అధ్యక్షులు ప్రవీణ్, యువకులు చెన్న కేశవ్, కుమార్ రెడ్డి, శివ, జెఎస్ఆర్ యూత్ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిమాజీ ప్యూటీ మేయర్ మాట్లాడుతూ అమ్మవారు ప్రజలందరిని చల్లగా చూడాలని, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలు కలిగించాలని వేడుకున్నారు.



ఘాన్సీ బజార్‌లోని గాయత్రీ భవన్‌లో యంగ్ స్టార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైభవంగా బెంగాలీ దసరా ఉత్సవాలు

## పోగొట్టుకున్న 32 ఫోన్ల రికవరీ

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** పోగొట్టుకున్న దింగిలించిన సెల్ ఫోన్ లను పోలీసులు రికవరీ చేశారు. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత రెండు నెలలుగా పోగొట్టుకున్న ఫోన్లను పట్టుకొని వాటిని బుధవారం నాగోల్ ఇన్స్పెక్టర్ మక్బూల్‌జానీ ఆధ్వర్యంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత రెండునెలల క్రితం నుంచి ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తుల యొక్క ఫోన్‌లను డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్స్ తెలంగాణా పోలీస్, సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిపై రిజిస్టర్ ద్వారా ఐఎంఈఐ నెంబర్ తో మొత్తం 32 సెల్‌ఫోన్స్ వెతికి బాధితులకు ఇవ్వడం జరిగిందన్నారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను వెతికి పట్టుకున్న క్రైం సబ్ఇన్స్పెక్టర్ ఎస్.నర్సింహా, క్రైం కాన్స్టేబుల్స్ సుభాష్ , సాయిక్, శ్రీకాంత్, హిమబిందు బృందాన్ని ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్యగౌడ్, ఇన్స్పెక్టర్ మక్బూల్‌జానీ అభినందించారు.

## ఘనంగా అమ్మవారి నవరాత్రి వేడుకలు



అమ్మవారి దర్శనంలో పాల్గొన్న హరీష్‌రావు, దేవిప్రసాద్

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** చైతన్యపురి డివిజన్ ప్రభాత్‌నగర్ కాలనీలో శరన్నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా వేలాదిమంది భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేస్తున్నారు. మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవిప్రసాద్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగలక్ష్మి యాదగిరిముదిరాజ్, ప్రభాత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాదగిరిముదిరాజ్, నిర్వాహకులు కిరణ్‌కుమార్, సంతోష్, కోటి, అభిలాష్, ప్రసాద్, శ్యాము, పాల్గొన్నారు.

## వైభవంగా బతుకమ్మ వేడుకలు



ముచ్చుకుందన దిలో బతుకమ్మ ఉత్సవాలో పాల్గొన్న కార్పొరేటర్ జి.శంకర్ యాదవ్‌లు

**బేగంబజార్,అక్టోబర్ 1 ప్రభాతవార్త :** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా పురానాపూల్ స్వామివివేకానందనగర్ కనకదుర్గదేవాలయంలో అమ్మవారి హోమం పూజలను నిర్వహించారు. అధికసంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు. ముచ్చుకుందాలో బతుకమ్మ... తెలంగాణ ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకునే దసర పండుగలో భాగంగా మహిళలు అధిక ప్రాధాన్యత ఇచ్చే పండుగే బతుకమ్మ ఉత్సవాలు విఠలేశ్వర మందిరం వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. బతుకమ్మ ఉత్సవాలను బేగంబజార్ కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్ ప్రారంభించారు. ఉస్మాన్ షాహి, అశోక్‌బజార్, సిబిఎస్ తదితర బస్తీలలో పెద్ద ఎత్తున్న మహిళలు బతుకమ్మలను ఆలకరించుకుని తీసుకుని వచ్చి ఆనందోత్సవాలమధ్య బతుకమ్మ పండుగను జరుపుకున్నారు.



దేవిశరన్ననవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని విఠల్‌నగర్‌లో నెలకొల్పిన అమ్మవారి మండపంలో అమ్మవారి పూజలో పాల్గొన్న బిఆర్ఎస్ మహిళా నాయకురాలు శాంతిదేవి

## పేద రోగుల సహాయకులకు అన్నదానం

**గన్‌ఫౌండ్రి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** అసద్, అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యం కోసం పేద రోగులకు ఉచితంగా అన్నదానం చేశారు. ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో సుమారు 600 మంది పేదరోగులకు ట్రస్ట్ చైర్మన్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలనుంచి పేద రోగులకు ప్రతినెల మూడు వారాలపాటు అన్నదానం చేయడం, ముఖ్యంగా ముజీబ్ తల్లిదండ్రుల పేరిట అన్నదానం చేయడం పట్ల సంతోషదాయకమన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్,అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్. రాజ్ కుమార్,ఎం.ఎన్.జె క్యాన్సర్ అధ్యక్షులు బి.శివకుమార్ ,కార్యదర్శి చంద్రశేఖర్,రాజు,ముస్తాఫా,వహీద్,హాబీబ్ పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ**

**గోషామహల్,అక్టోబర్ 1ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాల నివారణకు కొరకు వాహనదారుల ట్రాఫిక్ నిబంధనలు పాటించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.బాలకృష్ణ కోరారు. దసరా పండుగ సందర్భంగా వాహనాదారులు,ముఖ్యంగా యువకులు ట్రిబుల్ రైడింగ్‌చేయవద్దన్నారు.ఇష్టాను సారంగా అడ్డదిడ్డంగా వాహనాలను నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు.సంతోషంగా దసరా పండుగను జరుపుకోవాలని కోరారు.

## అంగన్వాడీ, ఆశావర్కర్లు, పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



అంగన్వాడీ, ఆశావర్క'ర్లు, జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, అక్టోబరు 1 ప్రభాతవార్త:** అంగన్వాడీ, ఆశావర్క'ర్లు, జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులకు దసరా కానుకలను గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ బుధవారం అందించారు. స్థానిక కార్పొరేటర్ కార్యాలయం వద్ద అంగన్వాడీ టీచర్లకు, అయాలకు,ఆశా వర్కర్లకు,జిహెచ్ఎంసి పారిష్యుద్ధ కార్మికులకు, ఎస్ఎఫ్ఏలకు మహిళలకు చీరలు, పురుషులకు కానుకలను అందచేసారు. అనంతరం సిబ్బందితో పాటు డివిజన్ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియచేసారు.కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్ గారు, డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, దామోదర్,పి.నర్సింగ్ రావు, ఎం.ఉమేష్,శివ కుమార్,ఆనంద్ రావు,లక్ష్మణ్ యాదవ్,డి.కుమార్, అరుణ్ కుమార్,జ్ఞానేశ్వర్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహార్నవమికి శ్రీమహిషాసురమర్ధినిగా పార్వతీదేవి దివ్యదర్శనం



శ్రీ మహిషాసురమర్థినిదేవిగా శ్రీ పార్వతీదేవి అమ్మవారు

**నాంపల్లి, అక్టోబరు 1 ప్రభాతవార్త :** అంగరంగ వైభవంగా జరుగుతున్న శరన్నవరాత్రోత్సవాల్లో బుధవారం మహర్నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ పార్వతీదేవి భక్తజన సందోహానికి శ్రీ మహిషాసురమర్ధినిదేవిగా దివ్యదర్శనంతో తన్మయుల్ని చేశారు. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ నిర్వహణలోని గాంధీనగర్‌లో సుప్రసిద్ధ శ్రీ సంగమేశ్వరస్వామి, శ్రీ వేంకటేశ్వ రస్వామి వార్ల దేవాలయంలో జరుగుతున్న శ్రీదేవీ శరన్నవరాత్రోత్సవాల్లో అర్చక స్వాములు ఎం.చంద్రశేఖర్‌శర్మ, ప్రవీణ్‌కుమార్, మురళీ కృష్ణమాచార్యులుతో కలిసి ఆలయంలో వేంచేసివున్న శ్రీ పార్వతీదేవి అమ్మవారిని శ్రీ మహిషాసుమర్ధినిదేవిగా అలంకరించి శాస్త్రోక్తంగా అభిషేకం తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా చివరి రోజు గురువారం విజయదశమిని పురస్కరించుకొని శ్రీపార్వతీదేవి అమ్మవారిని శ్రీ రాజరాజేశ్వరిదేవి అలంకారంతోపాటు ఉదయం 9గంటల నుండి మహాపూ ర్ణాహుతి, రాత్రి 6గంటల నుండి శమీపూజ ఇత్యాది పూజాది కార్యక్రమాలు పెద్దయెత్తున నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణాధికారి పి.లక్ష్మారెడ్డి, అర్చకస్వాములు తెలిపారు.



అమ్మావారికి పూజల నిర్వహిస్తున్న బార్ అసోసియేషన్ ఆఫ్ లేబర్‌కోర్టు సభ్యులు


IN THE COURT OF THE HON'BLE 11 SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT MALKAJGIRI

O.S. No. 440 OF 2023

Between:

K. Sushma Redy ...Plaintiff

AND

Dy. Commissioner GHMC & others ...Defendants

NOTICE

(To whomsoever it may concern)

The General Public are hereby informed that the above named plaintiff filed the suit for Declaration of Title in respect of house and house plot and also declare that she is being only legal heir of deceased Bembadi Balreddy and Bembadi Indira who died on 27-04-2014, 11-08-2023, the same is Posted on 16-10-2025 for appearance of objection. If anybody has got any objection in the above case may appear before the above court at 10:30 a.m. on 16-10-2025 either in person or through an Advocate, otherwise the case will be decided on merits.

//By order of the Hon'ble Court//

T. RAJESHAM
Advocate
Office at 16-11-511/D/272, E-3, Punram Shalivahana Nagar, Dilsukhnagar, Hyderabad, T.G.
Cell No. 9347804848

## ఘనంగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



నవదుర్గా మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న హమాలీ సంఘం అధ్యక్షుడు కుమార్ సురేష్, ప్రధాన కార్యదర్శి దానం శేఖర్ తదితరులు

**మలక్ పేట , అక్టోబర్ 1, ప్రభాతవార్త:** మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్లో అఖిల హైదరాబాద్ హమాలి సంఘం అధ్యక్షుడు కుమార్ సురేష్, ప్రధాన కార్యదర్శి దానం శేఖర్ ల ఆధ్వర్యంలో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతిరోజు పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అఖిల హైదరాబాద్ హమాలీ సంఘం అధ్యక్షుడు కుమార్ సురేష్, ప్రధాన కార్యదర్శి దానం శేఖర్ లు మాట్లాడుతూ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతిరోజు అమ్మవారిని ఒక్కొక్క అలంకారంతో సుందరంగా అలంకరించి పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. అదేవిధంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల హైదరాబాద్ హమాలీ సంఘం ఉపాధ్యక్షులు పి.కథలయ్య, లక్ష్మణ్, ఏం.రాజు, కోశాధికారి ఎన్.రవీందర్ కుమార్, సంయుక్త కార్యదర్శి ఎం. కుమార్, డి.రాజు, పి.నర్సింగరావు, కె.మురళి, కార్యనిర్వాహక కార్యదర్శులు బి. శరణప్ప, కుమార్, వెంకటేష్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

**: టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్**



అమ్మవారికి ప్రత్యేక పూజ నిర్వహిస్తున్న టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్, లింగాల శ్రీనివాస్ గౌడ్, కిషన్ సింగ్ తదితరులు

**మలక్ పేట , అక్టోబర్ 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ లో మూసారాంబాగ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహం వద్ద ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతి రూపాలని పేర్కొన్నారు. ప్రజలందరూ కలిసిమెలిసి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. నిర్వాహకులు లింగాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషన్ సింగ్, నాయకులు చక్రపాణి, పున్ రెడ్డి కృష్ణారెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలలో ఘనంగా లక్ష్మీనారాయణ హోమం



లక్ష్మీనారాయణ హోమం నిర్వహిస్తున్న దృశ్యం.

**వనస్థలిపురం అక్టోబర్ 1,ప్రభాతవార్త** వనస్థలిపురం సచివాలయనగర్ లో గల శ్రీ పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం లక్ష్మీనారాయణ హోమం,తిరువీధుల్లో సూర్యప్రభ వాహనం,ఉత్తరమూర్తులకు అభిషేకం, శ్రీవారి కళ్యాణం,సాయంత్రం బ్రహ్మశ్రీ మాచిరాజు కిరణ్ కుమార్ చే శ్రీ వెంకటేశ్వర విలాసం ప్రవచనం నిర్వహించారు. ఆలయ గౌరవ చైర్మన్ రంగినేని వెంకట్రావు శ్రీవారిని దర్శించుకున్నారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లక్ష్మయ్య,కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పండుగలు సాంప్రదాయాలకు ప్రతిరూపాలు : ఏడిఇ వినోద్ రెడ్డి



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆస్మాన్ ఘాడ్ ఏడిఇ వినోద్ రెడ్డి, ఎఇ శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది ప్రభాకర్ తదితరులు

**మలక్ పేట , అక్టోబర్ 1, ప్రభాతవార్త:** పండుగలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపాలని ఆస్మాన్ ఘాడ్ ఏడిఇ వినోద్ రెడ్డి, ఎఇ శ్రీనివాస్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆస్మాన్ ఘడ్ విద్యుత్ శాఖ కార్యాలయంలో దసరా వేడుకలను పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి ఆయుధ పూజలను భక్తిశ్రద్ధలతో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలను కలిసిమెలిసి జరుపుకోవడంతో ఐక్యత పెంపొందుతుందని పేర్కొన్నారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎన్ .బాల్ రెడ్డి, జి. ప్రభాకర్, సాయి కృష్ణ, ఏ. ప్రభాకర్, జహంగీర్, బి. ప్రభాకర్, ఐ. శ్రీనివాస్ రెడ్డి, రాము, దాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి



అమ్మవారి పూజలో పాల్గొన్న మధురఉపేందర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని గ్రీన్‌హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీదేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీదుర్గమాతకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధురఉపేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శైలజారెడ్డి, రజినీ, రాణి, మదరపు శైలజ, అరుణ, సరిత, వరూధిని, మహాలక్ష్మీ, గీత, కృష్ణవేణి, విమల, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# హరిహరపురంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



హరిహరపురంలో బతుకమ్మ సంబరాల్లో మహిళతో కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**వనస్థలిపురం అక్టోబర్ 1,ప్రభాతవార్త :** శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ సంబరాల నేపథ్యంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని త్రిశక్తి దేవాలయం హరిహరపురం కాలనీ సంక్షేమ సంఘం భవనంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ సంబరాల వేడుకలలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణలో బతుకమ్మ పండుగను పూల పండుగ వాడవాడల్లో వీధి వీధుల్లో మహిళలందరూ ఆటపాటలతో ఘనంగా నిర్వహిస్తారని, "బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తూ, భూమి, నీరు, ప్రకృతికి మధ్య జరుపుకుంటుందని మరియు ప్రజలందరికీ బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, కాలనీ అధ్యక్షులు శంకరయ్య గౌడ్, త్రిశక్తి ఆలయ ఫౌండర్ విజయ భాస్కర్,చైర్మన్ నారాయణరెడ్డి, కాలనీ గౌరవాధ్యక్షులు విష్ణు నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు మురళీకృష్ణ,ప్రధాన కార్యదర్శి సందీప్ రెడ్డి మరియు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, దేవాలయ కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాలను సందర్శించిన యెల్మేటి అమరేందర్‌రెడ్డి



దుర్గామాతకు పూజలు చేస్తున్న టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి: చిత్రంలో బాల్‌నింగని జంగయ్య, వంగేటి మధుసూదన్‌రెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మల్లాపూర్, బాలాపూర్, బడంగ్‌పేట్‌లలో ప్రతిష్టించిన దుర్గామాత విగ్రహాలకు టిపిసిసి కార్యదర్శి, సీనియర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీదేవి శరన్నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా మల్లాపూర్, బాలాపూర్, బడంగ్‌పేట్ బాలాజీనగర్ కుమ్మరివాడ, సాయినగర్ ఫేస్-2 తదితర ప్రాంతాల్లో పర్యటించిన ఆయన దుర్గామాత మండపాలను సందర్శించి పూజలు చేశారు. అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో వెంకటాపూర్ మాజీ సర్పంచ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బొర్ర జగన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పోరెడ్డి వెంకట్‌రెడ్డి, వరికుప్పల వెంకటేశ్, వంగేటి మధుసూదన్‌రెడ్డి, గిరి నాయక్, సురేష్, వరికుప్పల టిల్లు, ఆచన శ్రీనివాస్, క్యారగారి శివ, క్యారగారి శ్రీధర్, మహేష్, సరికొండ రాజ్‌కుమార్, ప్రశాంత్‌కుమార్, శ్రీనివాస్, బాబు, రాజేష్, నల్లపూసల శ్రీనివాస్, బాల్‌నింగని జంగయ్య, భాను ప్రసాద్, రాజేష్ ఠాకూర్, చందర్, రాజు, ఉమాజీ, మనోహర్, రాఘవేందర్, మనీష్, మహేందర్, ప్రశాంత్, వేణు, ప్రవీణ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా గోనె శ్రీకాంత్ ఎన్నిక



చిలుకానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గోనె శ్రీకాంత్‌ను సత్కరిస్తున్న సంఘం నేతలు

**ఉప్పల్, అక్టోబరు 1 ప్రభాతవార్త :** చిలుకానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా బిజెపి సీనియర్ నేత గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ మేరకు బుధవారం చిలుకానగర్ ముదిరాజ్ సంఘ భవనంలో మాజీ అధ్యక్షులు కొంపల్లి రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కమిటీ సంఘ సభ్యుల సమావేశంలో కొత్త కమిటీని ఎన్నుకుంటూ తీర్మానించారు. ఈ సందర్భంగా జరిగిన ముదిరాజ్ సంఘ పెద్దలు అంబటి జగదీష్ ముదిరాజ్, కొంపల్లి బాలరాజు ముదిరాజ్, జిన్నా లక్ష్మి నారాయణ ముదిరాజ్, గోనె అంజయ్య ముదిరాజ్, దాసరి సిద్దయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడిగా గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ చిలుకానగర్ ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. సంఘం బలోపేతానికి తన వంతు పాటుపడుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ ముదిరాజ్ సంఘం సభ్యులు గుర్రాల భీమయ్య, పిట్లల నరేష్ ముదిరాజ్, నక్కబొయిన కేశవులు, పంగ సత్యనారాయణ, గుర్రాల మల్లేష్, నలవేలి మహేందర్, కొంపల్లి రాజు, తౌటి కృష్ణ, కావాలి నర్సింహ్మా, కొండ బాలేందర్, తెలంగాణ సంపత్, జిన్నా భిక్షపతి, మారబోయిన భిక్షపతి, గుర్రాల సత్యనారాయణ, సిక్కరి కృష్ణ, గుర్రాల స్వామి, జిన్నా బాలకృష్ణ, చెక్క శ్రీను, శ్రీరామ కిరణ్, నలవేలి చందశేఖర్, కొండ రాధకృష్ణ, జిన్నా నర్సింహ్మా, నరేష్, దండు యాదగిరి, మల్లేష్, సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : ఉప్పల



విద్యార్థులను అభినందిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు.నాగోల్ జెడ్‌పిహెచ్ఎస్‌లో పిడి శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో ఉప్పల్ జోన్ జిల్లా స్థాయి నుండి 69 ఎస్జిఎఫ్ వాలీబాల్, కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అనేక బహుమతులు గెలుచుకొని అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, శ్రీనివాస్‌యాదవ్, పద్మావతి, మహేందర్ పాల్గొన్నారు.

## బండారి లక్ష్మారెడ్డికి బిఆర్ఎస్ నేతల సత్కారం



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి సత్కరిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నేత జెట్ట కిషోర్ తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 1 ప్రభాతవార్త :** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని బుధవారం ఉప్పల్ డివిజన్‌కు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు కలిసి సత్కరించారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నేత జెట్ట కిషోర్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు బి.నిరంజన్‌చారి, బద్దం జ్ఞానేశ్వర్ గౌడ్, రాము తదితరులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పల్‌లో దసరా నవరాత్రి సందర్భంగా వివిధ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో పండుగ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.



ఉప్పల్‌లోని మహంకాళి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ తెల్కల మోహన్‌రెడ్డి, నాగుల ప్రభాకర్ తదితరులు

## ఉప్పల్ స్టేడియంలో దసరా ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

**రావణ దహనకాండ, జమ్మిపూజ, సాంస్కృతిక కార్యక్రమాలు**



ఉప్పల్ స్టేడియంలో దసరా ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఉత్సవ సమితి అధ్యక్షుడు ఎం.వరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 1 ప్రభాతవార్త :** ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో దసరా ఉత్సవాలకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఉప్పల్ దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను పరమేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ స్టేడియంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా గురువారం గురువారం సాయంత్రం 6గంటలకు జమ్మి పూజ, రావణ దహనకాండ,సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఉప్పల్ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తారని తెలిపారు. భారీ ఎత్తున బాణాసంచా కాల్చుతారని తెలిపారు. ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి సభ్యులు పాశికంటి నాగరాజు, ఈగ ఆంజనేయులు,లింగంపల్లి రామకృష్ణ,సల్లా ప్రభా కర్ రెడ్డి, నగేష్ కురుమ, మంద మురళీకృష్ణ రెడ్డి,పూజారి హనుమంత్, బజారు నవీన్ గౌడ్,జిత్తు, బంటి పాల్గొన్నారు.

## హబ్సిగూడలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



హబ్సిగూడలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కాలనీ మహిళ సంఘం నేతలు సల్ల విజయలక్ష్మి తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 1 ప్రభాతవార్త :** హబ్సిగూడ కాకతీయనగర్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హబ్సిగూడ కాకతీయనగర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో అడ్వయిజర్లు సల్ల చంద్రారెడ్డి, విజయలక్ష్మిరెడ్డి, సురేఖరెడ్డి, ఎం. అనితరెడ్డి, ఎం.పద్మలతరెడ్డి, వినితరెడ్డి, మెంబర్లు డి. రమాదేవి, భారతి, జి.శారధ, కృష్ణకుమారి, లక్ష్మి, శైలజ తదితరుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దసరా నవరాత్రి సందర్భంగా కాకతీయనగర్‌లో ప్రతి ఏటా ఉత్సవాలు ఘనంగా చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు బతుకమ్మ ఆడిపాడారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సంపులో బతుకమ్మలు నిమజ్జనం చేశారు.కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి: ఎంపిలు కొండా, ఈటల



బిజెపి ఎంపిలను కలిసిన శంకర్‌రెడ్డి బృందం

**సరూర్‌నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బిజెపి జెండాలు ఎగురవేయాలని ఆ పార్టీ ఎంపిలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటెల రాజేందర్‌లు పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర బిజెపి నాయకుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకుల బృందం ఎంపిలను వారి వారి నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి ఇద్దరు ఎంపిలను శాలువాలతో సన్మానించి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైన ఋదున పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు గెలుపుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ మేరకు క్షేత్ర స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేసి ప్రత్యర్థి పార్టీలను మట్టి కరిపించాలని అన్నారు. ఎంపిలను కలిసిన వారిలో శంకర్‌రెడ్డితో పాటు జోరల ప్రభాకర్, కాశెట్టి కుమార్, రామిడి శేఖర్‌రెడ్డి, రామిడి మహేందర్‌రెడ్డి, ఎం.నర్సింహా తదితరులు ఉన్నారు.

## దుర్గామాతకు అందెల శ్రీరాములు యాదవ్ పూజలు



దుర్గామాత మండపాన్ని సందర్శించిన మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్: చిత్రంలో చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, రేసు నర్సింహారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవ రాత్రి మహోత్సవాల సందర్భంగా నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్ దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి అమ్మవారి మండపాన్ని సందర్శించి పూజలు చేసిన ఆయనను ఉత్సవ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, కార్పొరేషన్ పార్టీ అధ్యక్షుడు రామిడి వీరకర్ణారెడ్డి, రేసు నర్సింహారెడ్డి, లక్ష్మీనారాయణ యాదవ్, రాంబాబు గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీరాంరెడ్డి, తిరుమల్‌రెడ్డి, బంగారు రవికాంత్, మల్లేష్ యాదవ్, విఘ్నేష్, కిరణ్, నర్సింహారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, బిక్షపతిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్ల సాధన కోసం కార్మికుల ధర్నా



మీర్‌పేట్ కార్పొరేషన్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు: చిత్రంలో సిపిఎం నేతలు దాసరి బాబు తదితరులు

**సరూర్‌నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులు బుధవారం ధర్నా చేశారు. పారిశుధ్య కార్మికులందరికీ నెలలో నాలుగు రోజులు సెలవులు ఇవ్వాలనీ, క్రమం తప్పకుండా డ్రెస్సులు, చెప్పులు, బూట్లు ఇవ్వాలనీ, జీతాలు సరిగ్గా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ ధర్నాకు సిపిఎం నాయకులు గోరెంకల నర్సింహ, దాసరి బాబు తదితరులు మద్దతు తెలిపారు. ఈ నేపథ్యంలో కార్మికుల పక్షాన వారు అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ సంరెడ్డి నాగేందర్‌రెడ్డితో చర్చలు జరిపారు. అయితే కార్మికుల న్యాయమైన డిమాండ్లను తీర్చడానికి హామీనిచ్చారని సిపిఎం నాయకులు తెలిపారు. ఈ ధర్నాలో భారతమ్మ, అంజూర, బావమ్మ, సిహెచ్ యాదగిరి, జగన్, దాసరి లలిత, సంపూర్ణ, కమలమ్మ, బుగ్గమ్మ, స్వరూప, గిరి, ప్రభాకర్, నర్సింహ, శ్రీధర్, సుంకోజు యాదగిరిచారి, ఎన్.వెంకయ్య, అంజయ్య, రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మాత ఆశీస్సులు అందరిపై ఉండాలి



అమ్మవారి పూజలో పాల్గొన్న గురుమాత వెంకటమ్మ

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** జగన్మాత జగజ్జనని దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని శ్రీదుర్గాభవాని, శ్రీరేణుకఎల్లమ్మ వ్యవస్థాపకురాలు, గురుమాత, శ్రీమాతా శక్తిపీఠం, దేవిఉపాసకురాలు సోమ వెంకటమ్మ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ మారుతినగర్‌లోని శ్రీదుర్గాభవాని, శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలో సోమ వెంకటమ్మ ఆధ్వర్యంలో దుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా అమ్మవారు బుధవారం శ్రీమహిషాసురమర్దినిదేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి అలంకరణ చూసి భక్తుల పరవశించిపోయారు. అమ్మవారికి శాస్త్రోయుక్తంగా పూజలు నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని వెంకటమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కళాభారతి ఆధ్వర్యంలో శారదానగర్‌లో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తున్న మహిళలు.

## దుర్గమ్మ పూజలో పాల్గొన్న కార్పొరేటర్



పూజలో పాల్గొన్న అరుణసురేందర్‌యాదవ్

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** నాగోల్ డివిజన్ జనప్రియ కాలనీలో శ్రీదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు కార్పొరేటర్ అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపైనా ఉండాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మూర్తి, భీమ్‌రెడ్డి, అశోక్, శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి సేవా పక్షంలో భాగంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వనిపల్లి,క్రాంతి గౌడ్ తదితరులు

**వనస్థలిపురం అక్టోబర్ 1,ప్రభాతవార్త :** సేవా కార్యక్రమాలు చేసినప్పుడే తగిన గుర్తింపు వస్తుందని రంగారెడ్డి జిల్లా బి.జె.పి.అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బి.జె.పి. సేవా పక్షంలో భాగంగా వనస్థలిపురం డివిజన్ బి.జె.పి. అధ్యక్షుడు కాటం క్రాంతి గౌడ్ ఆధ్వర్యంలో వనస్థలిపురం లోని రెడీ టూ సర్వ్ వృద్ధుల ఆశ్రమం లో బుధవారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్,సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి,నూతి శ్రీనివాసరావు, నాయిని శ్రీకాంత్ రెడ్డి,వీరస్వామి గౌడ్, గంగాపురం రామాంజనేయులు గౌడ్,దాసు, దయాకర్ చారి, అరుణ్ జోగి,ఆది నరసింహారావు, అనిల్ కుమార్ గౌడ్, అశోక్ కుమార్,రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో లోకకళ్యాణం సిద్ధిస్తుంది : సప్పిడి వెంకట్ రెడ్డి



తప్పిడి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి సంతానలక్ష్మీ అలంకారం తీర్చిదిద్దిన దృశ్యం

**కుషాయిగూడ, అక్టోబర్ 1, ప్రభాతవార్త** అమ్మవారి ఆశీస్సులతో లోకకళ్యాణం సిద్ధిస్తుందని పలు ఆలయాల నిర్మాణ సహాయ కర్త, ఆలయ కమిటీ సభ్యులు, సప్పిడి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. కమ్మవారి శరన్నవా రాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కాప్రా సర్కిల్ పరిధిలోని కుషాయిగూడ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సంతాన మహాలక్ష్మీ అవతారంలో చప్పిడి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ అభిషేకాలు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయన కుటుంబానికి ప్రత్యేక ఆశీస్సులను అందజేశారు. కార్యక్రమంలో సప్పిడి శ్రీవిద్య సప్పిడి గణేష్ రెడ్డి శ్రీ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి దుస్తులు పంపిణీ



బోడుప్పల్ కార్పొరేషన్ లో మున్సిపల్ సిబ్బందికి బట్టలు పంపిణీ చేస్తున్న మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవి గౌడ్,హరికాంత్ గుప్తా దంపతులు

**బోడుప్పల్ ,అక్టోబర్ 1 ప్రభాతవార్త ;** నిరుపేద మహిళాలకు, బోడుప్పల్ కార్పొరేషన్ 1, 2, 3వ డివిజన్ల మున్సిపల్ సిబ్బందికి, సుమారు ఐదువందల మంది నిరుపేద మహిళాలకు బట్టలు పంపిణి చేసిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ ఈ సందర్భంగా కొత్త రవి గౌడ్ మాట్లాడుతూ ... బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నిరుపేద ప్రజలకోసం ఎంతో చేశాడని దసరా బతుకమ్మ పండగ చీరలు నిరుపేద మహిళాలకు ఇచ్చిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ దే అని ఈ రోజు మాకు తోచినట్లు మా మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సహాయ సహకారంతో మా మున్సిపల్ సిబ్బందికి, మా డివిజన్లోని నిరుపేద మహిళాలకు సుమారు 500 మందికి బట్టలు, చీరలు పంపణి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మూసారాంబాగ్ లక్ష్మీ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ పలువురు మహిళలు తదితరులు (మలక్ పేట ,ప్రభాతవార్త)



శాలివాహన నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలుఊ నిర్వహిస్తున్న మహిళలు, చిత్రంలో దొంతుల మాణిక్ రెడ్డి తదితరులు (మలక్ పేట ,ప్రభాతవార్త)